క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతికి సంతాపం



మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, పార్టీ శ్రేణులు

అరకులోయ రూరల్‌: పెదలబుడు పంచాయతీ లిట్టిగూడ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్‌ నాయకుడు కొర్రా రామకృష్ణ(71) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పాల్గుణ గ్రామానికి వెళ్లి రామకృష్ణ మృతదేహం వద్ద నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. పార్టీ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్‌, పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడ కిరణ్‌కుమార్‌, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్‌, నేతలు శెట్టి అప్పాలు, శ్రీను, సోమేష్‌, నర్సింగ్‌, గురు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మరింత ప్రోత్సాహం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్‌ శ్రీధర్‌

వీఆర్‌ పురం: దివ్యాంగుల వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక రేఖపల్లి ఎంఈవో కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్‌ ఎస్‌.శ్రీధర్‌ మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఏఎస్‌డీఎస్‌ సంస్థ డైరెక్టర్‌ గాంధీబాబు, ఐఈఆర్‌పీ సిబ్బంది జ్యోతి, సాయిచందన తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రపై గ్రామాల్లో ప్రచారం



లోతేరు పంచాయతీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అరకులోయ రూరల్‌: మండలంలోని గన్నెల, ఇరగాయి, లోతేరు పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం పర్యటించి, ఈ నెల 13న హుకుంపేటలో నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రపై విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న సీఎం జగనన్నకు రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల సర్పంచ్‌ ఫోరం అధ్యక్షుడు రమేష్‌, పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌, పీఏసీఎస్‌ పర్సన్‌ ఇన్‌చార్జి హస్తినకుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్‌ పనులకు శంకుస్థాపన



పైపులైన్‌ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు

మారేడుమిల్లి: మండలంలోని డి.వి.కోట పంచాయతీ లంకపాకలు, పులిగొప్పవీది, తాడేపల్లి పంచాయతీ పి.జి.లంక గ్రామాల్లో జల్‌జీవన్‌ మిషన్‌ ద్వారా పైపులైన్‌ కనెక్షన్‌, ట్యాంకు నిర్మాణ పనులను ఎంపీపీ సార్ల లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీబాబు, మండల కన్వీనర్‌ సత్యనారాయణరెడ్డి, వైస్‌ ఎంపీపీ లత, సర్పంచ్‌లు సోమాలమ్మ, సోమిరెడ్డి తది తరులు ప్రారంభించారు. కార్యదర్శి గంగరాజు, మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ దూడ స్మిత్‌, నేతలు బాలురెడ్డి, సోమిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతులను ప్రోత్సహించాలి

అరకులోయ రూరల్‌: స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు చిన బాబు మాట్లాడుతూ కాఫీ రైతుల సమస్యలను ఐటీడీఏ అధికారులు పరిష్కరించాలన్నారు. కాఫీ రైతులకు నిధులు సకాలంలో అందజేసి ఆదుకొని సాగుపై ప్రోత్సహించాలని కోరారు.

అంగన్‌వాడీలు.. పోషక నిలయాలు



ఇది కదా అభివృద్ధి

- గర్భిణులు, బాలింతలు, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ
- గతం కంటే మెరుగైన పౌష్టికాహారం
- వైఎస్సార్‌ సంపూర్ణ పోషణ ప్లస్‌తో ఆరోగ్యం
- శిథిలమైన భవనాలకు మరమ్మతులు



నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ చేకూరుంది. అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మకు ప్రతిరూపంగా నిలుస్తున్నాయి. బుడిబుడి అడుగులేసే చిన్నారులను ఆటపాటలతో లాలిస్తున్నాయి. అమ్మలా అక్కున చేరుకుని విద్యాబుద్ధులు నేర్పిస్తున్నాయి. బాలింతల, గర్భిణుల ఆరోగ్య సంరక్షణపై నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయి. ప్రీ స్కూలు విద్యకు ఆదరణ రోజురోజుకు పెరుగుతోంది.నాణ్యమైన పౌష్టికాహారంతోపాటు మెరుగైన వైద్య సేవలందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

జి.మాడుగుల: గత టీడీపీ ప్రభుత్వం హయాంలో అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించకపోవటం, పాత భవనాలకు కనీస మరమ్మతులు చేపట్టకపోవటం, ఇరుకు గదుల్లోను అద్దె ఇళ్లల్లో నిర్వహణతో గాలికి వదిలేసింది. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే వారు అనేక అవస్థలు పడ్డారు. అప్పట్లో టీడీపీ ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థను కనీసం పట్టించుకోలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత నుండి అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి చర్యలు చేపట్టారు. మండలంలో 12 కొత్త భవనాలు మంజూరు కాగా ఒక్కో భవనానికి రూ.15లక్షల చొప్పున రూ.1.80 కోట్లు మంజూరు చేశారు. 67 భవనాలకు విద్యుత్‌ సౌకర్యం, తాగునీరు, భవనాలకకు పెయింటింగ్‌ వంటి పనులు మంజూరు చేశారు. మరుగుదొడ్లు అంగన్‌వాడీ వ్యవస్థను ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయి.నూతన భవనాలు, పాత భవనాలకు మరామ్మతులు నిధులు మంజూరు చేయటంతో చకచకా పనులు జరుగుతున్నాయి. కేంద్రాల్లో గర్భిణీలకు, బాలంతలకు,చిన్నారులకు వైఎస్సార్‌ పోషణ కిట్స్‌ అందిస్తున్నారు. చిన్నారులకు సృజనాత్మక విద్య అందిస్తున్నారు. మండలంలోని నాడు–నేడు కింద 12 భవనాలు మంజూరయ్యాయి. 74 భవనాలకు మరమ్మతు పనులు చేపడుతున్నారు.

నాడు–నేడు పథకం ద్వారా మండలంలో సలమరంగి, పినజాగేరు,చేపల్లి, గనెల్స, గంగాదేవిగుడి, వంట్లమామిడి, తాడిపాలెం, ఉర్లమెట్ట, కప్పలు, డేగలరాయి, చింతలగొంది, ఎస్‌.పెదబయలు ప్రాంతాల్లో కొత్త భవనాలు మంజూరయ్యాయి.

- జి.మాడుగుల అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో 360 కుటుంబాలు ఉన్నాయి. పిల్లలు–58, గర్భిణులు–6, బాలింతలు–నలుగురు ఉన్నారు.
- సుర్మతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో 129 కుటుంబాలున్నాయి. పిల్లలు–35మంది, గర్భిణులు–2, బాలింతలు–ముగ్గురు ఉన్నారు.
- వాకపల్లి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో 52 కుటుంబాలున్నాయి. పిల్లలు–26 మంది, గర్భిణుల–7 గురు, బాలింత–ఒకరు ఉన్నారు.
- భీరం అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో 73 కుటుంబాలున్నాయి. పిల్లలు–42మంది, గర్భిణులు–1, బాలింతలు–ముగ్గురు ఉన్నారు.
- వై.వాకపల్లి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో 108కుటుంబాలు ఉన్నాయి. పిల్లలు–53, గర్భిణులు–4, బాలింతలు–ఆరుగురు ఉన్నారు.
- అనర్స అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో 60 కుటుంబాలున్నాయి. పిల్లలు–20, గర్భిణులు–ఇద్దరు, బాలింతలు –ఇద్దరు ఉన్నారు.
- వనెల్స అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో 73కుటుంబాలు ఉన్నాయి. పిల్లలు–23మంది, గర్భిణులు–ఇద్దరు, బాలింతలు–ముగ్గురు ఉన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

సేవలివీ..

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో క్షేత్రస్థాయిలో విద్యావ్యవస్థను పటిష్టం చేయటానికి శ్రీకారం చుట్టారు. నాడు–నేడు ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, పాత భవనాలు మరమ్మతుకు నిధులు మంజూరు చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు కేంద్రాల ద్వారా వైఎస్సార్‌ సంపూర్ణ పోషకాహారం కిట్‌లు, బాలామృతం, పాలు, గుడ్లు తదితర పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు. ప్రీ స్కూల్‌ ద్వారా చిన్నారులకు విద్య అందిస్తున్నారు. భోజనం కూడా ఇస్తున్నారు. కేంద్రంలో ఆట, పాటలు, బొమ్మలతో పాఠాలు బోధిస్తున్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో సృజనాత్మకతను పెంచే విధంగా ప్రభుత్వం రూపొందించిన అంశాలతో బోధన సాగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారు. గ్రామాల్లో వైద్య సిబ్బందితో కలిసి సేవలందిస్తారు.

మండలం : జి.మాడుగుల	
పంచాయతీలు	17
గ్రామాలు	314
జనాభా	65,800
మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు	252
మెయిన్‌ అంగన్‌వాడీ కేంద్రాలు	96
మినీ కేంద్రాలు	156
అంగన్‌వాడీ మెయిన్‌ టీచర్లు	96
మినీ కేంద్రాలు టీచర్లు	156
ఆయాలు	95
5 సంవత్సరాల లోపు చిన్నారులు	7036
గర్భిణీలు	767
బాలింతలు	770
మంజూరైన కొత్త భవనాలు	12



ప్రీ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారులకు విద్యాబోధన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త



అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు



సాదేకు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం

సకాలంలో పోషకాహారం



అంగన్‌వాడీ కేంద్రం ద్వారా సకాలంలో పోషకాహారం అందుతుంది. పట్నాలకు వెళ్లి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైద్య పరీక్షలు, టీకాలు వంటి సేవలు పొందా లంటే ఖర్చుతో కూడుకొన్నపని. కేంద్రంలోనే ఆరోగ్యకరంగా ఉండే పోషకాహారం అందించట మేకాకుండా టీకాలు, వ్యాక్సినేషన్‌ వంటి వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు చేయటం, ఆరోగ్యపరమైన సూచనలు, సలహాలు అందించడం హర్షణీయం.

– లక్ష్మి , సాదేకు గ్రామం, జి.మాడుగుల మండలం

ఆదరణ పెరిగింది



అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కాగా అమలు చేస్తున్నాం. గర్భిణులు, బాలింతలకు డాక్టర్లు, వైద్యసిబ్బంది ద్వారా ఆరోగ్య పరీక్షలు, టీకాలు అందిస్తున్నాం. సకాలంలో గుడ్లు, పాలు, పోషకాహారం అందిస్తున్నాం. నాడు–నేడు కింద 12 భవనాలు మంజూరయ్యాయి.74 భవనాలకు విద్యుత్‌ సౌకర్యం,తాగునీరు, మరుగుదొడ్లు, పెయింటింగ్‌ పనులను చేపడట్టాం. గతకంటే అంగన్‌వాడీ కేంద్రాలకు ఆదరణ పెరిగింది.

– సువర్ణమ్మ, సీడీపీవో, జి.మాడుగుల.

రైతులకు అండగా ప్రభుత్వం



ధాన్యం కొనుగోలు కేంద్రంలో నాణ్యత మిషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, వ్యవసాయాధికారులు

గంగవరం: మండలంలోని జడేరు ఆర్‌బీకే వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవో కె.విశ్వనాథ్‌ మాట్లాడుతూ ఈ–క్రాప్‌ నమోదు చేసుకున్న రైతుల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. కోత పంట పనలను కుప్పలుగా వేసి, టార్పాలిన్‌లతో కప్పుకోవాలని సూచించారు. మొల్లేరు సొసైటీ సీఈవో బి.జయరాజ్‌ మాట్లాడుతూ రైతులు తమ పంటలను ఆర్‌బీకేల్లో విక్రయించి లాభాలు పొందవచ్చన్నారు. సర్పంచ్‌ మల్లికార్జునదొర, ఎంపీటీసీ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరుపేట ఆర్‌బీకే వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీపీ కుంజం మురళీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఏడీఏ సీహెచ్‌ కెవీ చౌదరి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తోందన్నారు. తుపాను కారణంగా వరి కోతలను వాయిదా వేసుకోవాలని సూచించారు. వైస్‌ ఎంపీపీ మురళీ, సర్పంచ్‌ కృష్ణ, లక్ష్మణ్‌, బాబ్జి, సత్తిబాబు, రత్నకుమార్‌, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమ ఫలాలు

కొయ్యూరు: మండలంలోని శరభన్నపాలెంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్‌ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో గడప గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు చేరువ అవుతాయన్నారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని, ఇందుకోసం అందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు జె.బాబులు, సచివాలయ కన్వీనర్‌ సుధాకర్‌, జిల్లా పార్టీ కార్యదర్శి సత్యనారాయణ, ఎంపీటీసీ సోమాగాంధీ, సర్పంచ్‌ సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ఎటపాక: స్థానిక సచివాలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కాక కామేశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పారదర్శకంగా అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మళ్లీ జగనన్నే రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కోరారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు సుస్మిత, ఉప సర్పంచ్‌ లక్ష్మి, మండల పార్టీ కన్వీనర్‌ వాసు తదితరులు పాల్గొన్నారు.



శరభన్నపాలెంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రమేష్‌, నేతలు



ఎటపాకలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కామేశ్వరి, నేతలు

వై.రామవరం: మండలంలోని యార్లగడ్డలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు అందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, వైస్‌ ఎంపీపీ విశ్వమ్మ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత మెరుగైన సేవలు

- సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు రిఫ్రెష్‌ శిక్షణ తరగతులు ప్రారంభం
- అధికారుల సూచనలు



అనంతగిరిలో మాట్లాడుతున్న ఎంపీపీ శెట్టినీలవేణి



కొయ్యూరులో మాట్లాడుతున్న ఎంపీడీవో సీతయ్య



వై.రామవరంలో శిక్షణలో పాల్గొన్న సిబ్బంది, వలంటీర్లు



చింతపల్లిలో సూచనలిస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య

అనంతగిరి/కొయ్యూరు/చింతపల్లి రూరల్‌/వై.రామవరం/రాజవొమ్మంగి: జిల్లాలోని పలు ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లకు రిఫ్రెష్‌ ట్రైనింగ్‌ కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. అనంతగిరి, కొయ్యూరు, చింతలిపల్లి, వై.రామవరం, రాజవొమ్మంగి తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పలు సూచనలిచ్చారు. విధి, విధానాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్‌ సుమిత్‌కుమార్‌ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండి మరింత మెరుగైన సేవలందించాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వహించి, ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలని చెప్పారు. పని ఒత్తిడికి గురికావద్దన్నారు. ఒత్తిడికి దూరంగా ఉండాలని, ఇందుకోసం యోగా, ధ్యానం వంటివి దినచర్యలో భాగంగా చేయాలని సూచించారు. సమష్టిగా పనిచేయాలని, నిత్యం ఉత్తేజంగా ఉండాలన్నారు. రెండు బ్యాచ్‌లుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. హార్ట్‌ఫుల్‌నెస్‌ సంస్థ ద్వారా ధ్యానం, యోగాపై అవగాహన కల్పించారు. ఎంపీపీలు శెట్టి నీలవేణి, కోరాబు అనూషాదేవి, కడబాల ఆనందరావు, గోము వెంకటలక్ష్మి, ఎంపీడీవోలు శ్రీహర్షిత్‌, సీతయ్య, ఆశాజ్యోతి, యాదగిరీశ్వరరావు, ఎస్‌ఐ రాము, జెడ్పీటీసీ సభ్యులు సూకరాజు, బాలయ్య, వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు గంగదుర్గ, ఈవోపీఆర్డీలు శ్రీనివాస్‌, శివకుమార్‌, కార్యదర్శులు పూర్ణచంద్రరావు, శ్రీనివాస్‌, మధుసూదనరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు రక్ష

హుకుంపేట: పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. భూర్జ పంచాయితీ మజ్జివలసలో ఆయన పర్యటించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ గిరిజనుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందన్నారు. గ్రామల్లో ఏ ఒక్క పేదవాడు కూడ దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టి గడప వద్దకే వైద్య సేవలు అందిస్తుందన్నారు. శిబిరంలో 571 మందికి వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారులు డాక్టర్‌ అనుషా, గాయత్రిలు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యు డు మత్స్యలింగం, ఎంపీపీ రాజుబాబు, ఎంపీడీవో వెంకటరావు, ఈవోపీఆర్డీ అప్పలరాజు, సీడీపీవో బాలచంద్రమణి దేవి, సర్పంచ్‌ పాంగి మొత్తి, ఎంపీటీసీ సభ్యుడ మజ్జి హరి, మార్కెట్‌ కమిటీ వైస్‌ చైర్మెన్‌ కొండలరావు, జేసీయస్‌ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బొంజుబాబు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్యామిలీ క్రిస్మస్‌ వేడుకలు

దుంబ్రిగుడ: అరకు సంతబయలు గ్రామంలోని బాప్టిస్ట్‌ చర్చ్‌లోని సోమవారం ఫ్యామిలీ క్రిస్మస్‌ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ దైవసేవకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ప్రభువు ఏసు అనుసరించిన మార్గంలో నడవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పాస్టర్లు తదితరులు ఎమ్మెల్యే పాల్గుణను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చెట్టి పాల్గుణను సన్మానిస్తున్న పాస్టర్లు

మన్యంలో భారీ వర్షం

దుంబ్రిగుడ/ముంచంగిపుట్టు/జీకే వీధి/జి.మాడుగుల: మిచాంగ్‌ తుపాను నేపథ్యంలో అల్లూరి జిల్లా వ్యాప్తంగా సోమవారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్ని ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షంతో పంటలను కాపాడుకునే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. వరి కుప్పలపై టార్పాలిన్లు కప్పి రక్షించుకుంటున్నారు. ఏకధాటి వర్షాలతో నానా అవస్థలు పడుతున్నారు. గూడెం కొత్తవీధిలో వారపు సంత వర్షం వల్ల బోసిపోయింది. చిరువ్యాపారులు ఇబ్బందులు పడ్డారు.



ముంచంగిపుట్టులో కురుస్తున్న వర్షం

ఘాట్‌రోడ్డులో ట్రాఫిక్‌ జామ్‌

మారేడుమిల్లి: మారేడుమిల్లి– చింతూరు ఘాట్‌ రోడ్డులోని పాములేరు గ్రామం దాటిన తరువాత వాలీ సుగ్రీవ్‌ మలుపు వద్ద లోడు లారీ మరమ్మతులు కారణంగా అడ్డంగా నిలిచిపోయేది . దీంతో ఇరువైపులా భారీ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

హైందవ ధర్మ పరిరక్షణకు కృషి



మాట్లాడుతున్న రాధాకృష్ణ

జి.మాడుగుల: మండల కేంద్రంలో సమరసత సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు, భజనలు చేశారు. భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న పాకలపాటి గురుదేవుల కృష్ణాపురం ఆశ్రమం పీఠాధిపతి రామనంద స్వామిజీ మాట్లాడుతూ హైందవ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. విశాఖపట్నం భీమిలి సద్గురు సేవా ఆశ్రమం ప్రతినిధి సాయిరాం స్వామిజీ, రాధాకృష్ణ, మత్స్యరాజు, చిన్నబ్బాయి ఆచారి, సర్పంచ్‌ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వై.రామవరం: మండలంలోని పి.యర్రగొండ గురుకుల జూనియర్‌ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు కాలేజి వద్ద సోమవారం ఆందోళన చేశారు. అధికారులు స్పందించి కాలేజీలో తాగునీరు, మరుగుదొడ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు. గిరిజన సంఘం నాయకులు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.